
ప్రజాశక్తి





టిడ్కో గృహాల మంజూరుపై సమీక్ష

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ టిడ్కో గహాల మంజూరు అంశంపై హౌసింగ్ విభాగం అధికారులతో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. టిడ్కో గహాలలో నివాసం ఉంటున్న లబ్ధిదారుల సంఖ్య, నూతనంగా నిర్మించిన గహాలు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వెంకటేశ్వరపురం, అల్లీపురం కల్లూరుపల్లి, కొండ్లపూడి, అక్కచెరువుపాడు ప్రాంతాలలో నిర్మాణ పనులను పూర్తి చేసుకున్న అన్ని కేటగిరీలలోని టిడ్కో గహాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసేందుకు చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ 300 చ.అ వైశాల్యం గల టిడ్కో గహాలను అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, టి.పి.ఆర్.ఓ వాసు బాబు, వార్డు కో ఆర్డినేటర్లు,హౌసింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



దీపావళి వెలుగు..చీకటి కాకూడదు..!

దీపావళి ప్రతి ఒక్కరి కుటుంబంలో వెలుగులు నింపాలని ప్రతేడాది సంబరంగా జరుపుకుంటారు.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దీపావళి ఒక వ్యాపార సామ్రాజ్యంగా మారింది... ఈనెల 20న దీపావళి నిర్వహించనున్నారు. దీపాలు, టపాకాయలు వ్యాపారుల అత్యుత్సాహంతో ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. తాజాగా అంబేద్కర్ కొనసీమ జిల్లాలో బాణాసంచ తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం జరిగి ఆరుగురు మృతి చెందారు. దీంతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. జిల్లాలో టపాసుల తయారీ, నిల్వల గురించి కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆరా తీశారు. తనిఖీలు నిర్వహించాలని అగ్నిమాపక అధికారును ఆదేశించారు.

◆గోదాములు, తయారీ కేంద్రాలపై ఆరా

◆అడ్డగోలు అనుమతులు..వ్యాపారాలు

◆నిబంధనలే రక్ష



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

దీపావళి రోజు వెలుగుల కన్నా.. టపాసుల సందడే ఎక్కువగా కనిపిస్తుంది. ఇది ఒక పెద్ద వ్యాపారంగా మారిపోయింది. ఆ ఒక్కరోజే వందల కోట్ల వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. గతంలో తమిళనాడులోని శివకాశి నుంచి టపాలు తీసుకొచ్చి, ఇక్కడ అమ్మకాలు చేసుకునేవారు. గోదాముల్లో నిల్వచేసి, అమ్మకాలు చేసేవారు. సంవత్సరం సంపాదన ఒక్కరోజే రావడంతో ఇక్కడ నిబందనలు, హెచ్చరికలు పాటించడం లేదనే అరోపణలున్నాయి. పదేళ్ల క్రితం పెన్నా పొర్లు కట్టవద్ద టపాసుల తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి సుమారు 14 మంది మృతి చెందారు. కనీస జాగ్రత్తలు పాటించని కారణంగా అమాయకులు బలైపోయారు. జిల్లాలో ఏడు టపాసుల తయారీ కేంద్రాలు, 10 వరకు గోదాములు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా పెద్ద నష్టం వస్తుంది. బుధవారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో టపాసుల తయారీ కేంద్రంలో పేలుడు వల్ల ఆరుగురు మృతి చెందారు. జాగ్రత్తలు పాటించకపోవడం, నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తోంది. దీంతో ప్రభుత్వం ఇప్పుడు జాగ్రత్త పడుతోంది. జిల్లాలో ఎన్ని గోదాములు, తయారీ కేంద్రాలున్నాయో అక్కడ పరిశీలన చేస్తున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనుమతులు రద్దు చేసే అవకాశాలున్నాయి..

టపాసుల్లో రాజకీయ జోక్యం..!

రాజకీయ నాయకులు అన్ని విషయాల్లో జోక్యం పెరిగిపోతోంది. తాజాగా టపాసుల తయారీ కేంద్రాలు, గోదాములు అనుమతుల్లోనూ రాజకీయ నేతల ప్రమేయం కనిపిస్తోంది. గతంలో అగ్నిమాపక అధికారులు, రెవెన్యూ, పోలీసుల అనుమతులతో కేంద్రాలు ఏర్పాటు చేసుకునేవారు. ఇప్పుడు ఒక్కరోజు కష్టపడితే సంవత్సరం ఆదాయం వస్తుండడంతో వ్యాపారులు రాజకీయ నేతలను ఆశ్రయిస్తున్నారు. ఫోన్లో చేసిన వెంటనే అనుమతులు వస్తున్నాయి. జిల్లాలో దీపావళి ఒక్కరోజే వందల కోట్ల వ్యాపారం జరుగుతుంది. పేద, పెద్ద తేడా లేకుండా టపాసుల కోసం కొంత మొత్తం ఖర్చు చేస్తున్నారు. గతంలో జిల్లా అధికారులు ప్రమాదాలకు భయపడి కొన్ని నిబంధనలు పెట్టారు. నెల్లూరు నగరంలోని విఆర్‌సి, వైఎంసి మైదానంలో పాటు పాఠశాలల్లోని ఖాళీ స్థలాలలో దుకాణాలను అనుమతిచ్చేవారు. ప్రజలు అక్కడకెళ్లి కొనుగోలు చేసేవారు. అక్కడే అనేక జాగ్రత్తలు తీసుకునేవారు. ఇటీవల ఈ పరిస్థితి కనిపించడం లేదు. దుకాణాలకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. జిల్లా వ్యాపితంగా ఎక్కడపడితే అక్కడే దుకాణాలు పెడుతున్నారు. స్థానిక రాజకీయ నేతల జోక్యంతో విచ్చలవిడిగా రోడ్లపై, జన సంచార కేంద్రాల వద్ద దుకాణాలు వెలుస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయం ప్రజలను వెంటాడుతోంది. జిల్లా ఉన్నతాధికారులు దుకాణాలు, గోదాముల విషయంలో కఠినమైన నిబంధనలు పెడితే తప్ప ప్రమాదం నుంచి బయట పడే పరిస్థితి కనిపించడం లేదు. ఎక్కడైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే ప్రభుత్వం, అధికారులు స్పందిస్తున్నారు.

తనిఖీలు నిర్వహించండి-కలెక్టర్

దీపావళి పండుగ నేపథ్యంలో టపాలను తయారీ, గోదాములు తనిఖీ నిర్వహించి తనకు 48 గంటల్లో నివేదిక ఇవ్వాలని అగ్నిమాపక అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని, వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతా ప్రమాణాల తప్పని సరిగా పాటించాలని, వారిని గుర్తించి చర్యలు పేర్కొన్నారు. ప్రజలను ఉపయోగపడే విధానాలు తీసుకొస్తామని తెలిపారు.

రేపు సిఎం చంద్రబాబు రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి సిఎం ఎన్. చంద్రబాబునాయుడు ఈనెల 10 శుక్రవారం . సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం, ఈదగాలి గ్రామంలో విస్వసముద్ర బయో ఇధనాల్ ఏజెన్సీ ప్లాంట్‌ను ప్రారంభించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విజయవాడ నుంచి హెలికాప్టర్‌లో వచ్చి, 4.30 గంటలకు తిరిగి విజయవాడ వెళ్లనున్నారు. హెలిప్యాడ్‌ను కలెక్టర్, హిమాన్షు శుక్లా, ఎస్‌పి అజితా పరిశీలించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

డ్రెయిన్ నిర్మాణ పనులు పరిశీలన

నెల్లూరు కార్పొరేషన్ : కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక 37 వ డివిజన్ రామ్ నగర్ ప్రాంతం జి.ఎన్.టి రోడ్డులో నూతనంగా నిర్మించిన డ్రైను కాలువలను పరిశీలించారు. క్యూరింగ్ ప్రక్రియ పనులను పూర్తి చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.డ్రైను కాలువలను దాటి మెట్లు, ర్యాంపులు తదితర ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టకుండా సంబంధిత అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశం చారు.

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం



మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-నెల్లూరు : వ్యర్థాలను విలువైన సంపదగా మార్చేందుకు జిల్లాలో రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలనికలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ 4.0పై పారిశ్రామికవేత్తలకు జిల్లా పరిశ్రమలశాఖ, పర్యావరణ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ ప్రతిరోజూ 350 టన్నుల తడి, పొడి వ్యర్థాలను నగరపాలక సంస్థ సేకరిస్తుందని, ఈ వ్యర్థాలను రీసైక్లింగ్ ప్లాంట్ల ద్వారా విలువైన సంపదగా తయారుచేయవచ్చన్నారు. పారిశ్రామికవేత్తలందరూ రీసైక్లింగ్ యూనిట్ల స్థాపనకు ముందుకురావాలని, ప్రభుత్వపరంగా పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీలు, అనుమతులు సకాలంలో అందించి ప్రోత్సహిస్తామని కలెక్టర్ చెప్పారు.ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ డాక్టర్ పి. కష్ణయ్య మాట్లాడుతూ స్వచ్ఛాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగానే సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థ రీసైక్లింగ్ పాలసీ 4.0 (2025–30)ను ప్రభుత్వం ఆమోదించినట్లు చెప్పారు. ఈ పాలసీ ద్వారా వ్యర్థాలను పునర్వినియోగం చేయడం, రీసైక్లింగ్ చేయడం ద్వారా వేస్ట్–టు–వెల్త్ దిశగా రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ వై.ఓ.నందన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ అశోక్‌కుమార్ ఉన్నారు.

హాస్టళ్లలో వసతులు మెరుగుపరచండి..

అధికారులకు జవహర్ ఆదేశం



అధికారులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ కె. ఎస్ జవహర్ అన్నారు. బుధవారం ఆయన నెల్లూరు నగరానికి వచ్చారు. స్థానిక అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసులు అతి తక్కువగా నమోదవడం జిల్లా అధికారుల ఉత్తమ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మీదే ఆధారపడకుండా, జిల్లాలో పరిశ్రమలు విస్తతంగా ఉన్న దష్ట్యా సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఆయా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్థానిక నాయకుల వినతులను పరిశీలించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దష్టి పెట్టి ఎటువంటి లోటు రానీయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చదువుతోపాటు ఆరోగ్యం, దేహదారుఢ్యం, పారిశుధ్యం, పర్యావరణం వంటి వాటిపై ప్రత్యేకంగా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు.జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి శోభారాణి ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి తనిఖీ



ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సబ్ డివిషనల్ పోలీస్ ఆఫీసర్ బాలసుబ్రమణ్య బుధవారం కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ మెయింటైన్ చేస్తున్న అన్ని రికార్డులు పరిశీలించారు. నేరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటిని పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను క్లీన్ గా ఉంచుకోవాలని కందుకూరు టౌన్ ఎస్ఐ పులి శివ నాగరాజుకి డిఎస్‌పి సూచించారు డిఎస్‌పి వెంట కందుకూరు సిఐ అన్వర్ బాషా ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు ఎంపిక



ప్రజాశక్తి-కందుకూరు : చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూకందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటుతున్నారు. ఈ నెల 6న ఒంగోలులో నిర్వహించిన తైక్వాండో జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులైన పి సార్థిక్ (అండర్ 14),జె రేష్మి (అండర్– 17),ఎస్‌కె సాజిద్ (అండర్ – 17) లు ఎంపికయ్యారు.వీరు ఈనెల 11,12 తేదీలలో రేపల్లెలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఆ విద్యార్థులను బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సమాజానికి మరిన్ని సేవలు అందించాలి అని మానవత వ్యవస్థాపక అధ్యక్షులుఎన్ రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కందుకూరు పాత ఎల్ఐసి కార్యాలయములో మానవతా కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎం రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ ఆవరణలో మొక్కను నాటారు, కాళిదాసు వారి వీధిలో క్యాన్సర్ తో బాధపడుతున్న నాగసూరి శ్రీలక్ష్మికి రూ 5000లు ఆర్థిక సాయాన్ని అందజేశారు. సెంట్రల్ కమిటీ కన్వీనర్ సోమిశెట్టి శ్రీనివాసులు,పామూరు మానవతా చైర్మన్ ఒమేగా రామిరెడ్డి, సెంట్రల్ కమిటీ సభ్యులు రాటాల గోపి, సుబ్బారెడ్డి, కందుకూరు చైర్మన్ శశిధర్ రెడ్డి, ప్రెసిడెంట్ గుర్రం చిన్న అల్లూరయ్య, సెక్రటరీ గౌస్ మొహిద్దిన్, జాయింట్ సెక్రెటరీ ఎం నాగరాజు, డైరెక్టర్స్ కే రమేష్, అమతవాణి, కంసాని మయూరి, గోవిందమ్మ, సింగమ్మ ఉన్నారు.

అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పురపాలకసంఘం మెప్మా సమాఖ్య విభాగం ఇందిరాగాంధీ మహిళా సమాఖ్య సుల్తాన్ మొహిద్దిన్ నగర్ టేర్రర్స్ గార్డ్‌కు సంబంధించి గ్రీనరీ ఏర్పాటు చేసినందుకు హోం కంపోస్ట్ ను ఇళ్ళు వద్ద ఏర్పాటు చేసినందుకు ఆ ఏరియా ఆర్‌పి షేక్. షామీమ్ కు (ఎస్ఎఎస్ఎ అవార్డు) ను నెల్లూరులో కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా లో మొదటి స్థానంలో ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని సంతోషకరమనిమునిసిపల్ కమిషనర్ కె. అనుష తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు మెప్మా సిబ్బందిని కమీషనర్‌ని కందుకూరు పురపాలకసంఘము లో ఉన్న మెప్మా విభాగం సిఎంఎం సంపత్ కుమార్, సిఇఒ సురత్న కుమారి, ఎస్ఎం నగర్ ఇందిరాగాంధీ మహిళా సమాఖ్య ఆర్‌పి షేక్. షామీమ్ కు అభినందనలు తెలిపారు. సిఎంఎం సంపత్, అవార్డు గ్రహీత సిఇ సురత్న కుమారి ఉన్నారు.



చెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో ఇళ్ల దగ్గర కమీషనర్ కె అనూష ఆధ్వర్యం లో ఇంటి వద్ద నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్త గా ఇంటి వద్ద నే ఏ విధంగా విభజన చేసి సంబంధిత చెత్త బుట్టలలో ఉంచాలి అనే విషయం గురించి బుధవారం ప్రజలకి అవగాహన కల్పించారు.వార్డు శానిటేషన్ సెక్రటరీ మహేష్ రెడ్డి,ఎ పద్మ, ఎం పద్మ, బి శిరీష,ఎస్‌కె ఆసిఫా, ఎస్‌కె ఆస్మా , కె అలివేలు, పి గౌశియా,టి అశ్విని, కె. శివకుమారి,ఎస్‌కె కటిజా, ఎస్‌కె చాంద్ బేగం,యు దేవి, సిహెచ్ కామాక్షి,బిస్మిల్లా, మాధవి అవగాహన కల్పించారు. .

మున్సిపల్ కార్మికుల నిరసన ప్రదర్శన

‘సమ్మె కాలం’ వేతనం అందజేయాలని డిమాండ్



మున్సిపల్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థలో టెండర్ల రద్దు కోసం 15 రోజులు సమ్మె చేసిన సమయంలో నిర్వహించిన చర్చలల్లో పాలకులు, అధికారులు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం సమ్మె కాలం జీతం అందజేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని తడికల బజార్ సెంటర్ , జలకన్య విగ్రహం సెంటర్ ప్రాంతం నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు మున్సిపల్ కార్మికులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు మూలం ప్రసాద్, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కమిటీ ఉపాధ్యక్షురాలు జి.కామక్షమ్మ, మట్టిపాటి శ్రీనివాసులు ప్రసంగించారు. ప్రదర్శనలో కార్మికులు 60 ఏళ్లు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని,వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, పనిచేసేందుకు అవసరమైన పనిముట్లు,పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీలో నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ టెండర్లు రద్దు చేస్తున్నామని సమ్మె కాలం జీతం ఇస్తామని పాలకులు, అధికారులు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. వాగ్దానం చేసి మూడు నెలలు పూర్తి కావస్తున్నా నేటికీ సమ్మె కాలం జీతం కార్మికులకు అందజేయకపోవడం దారుణమన్నారు. ఈ సమస్య కమిషనర్ కు తెలియజేసినప్పటికీ లేఖల పేరుతో కాలయాపన చేయడం మంచి పద్ధతి కాదని విమర్శించారు. 93 మంది కార్మికులను 60 ఏళ్లు నిండాయనే నెపంతో పనిలో నిలిపివేశారని ఒక్క రూపాయి కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా పనిలో నిలిపివేయడం దుర్మార్గ చర్య అని విమర్శించారు.తక్షణమే వారిని యధాప్రకారం విధుల్లో కొనసాగించాలని,62 సంవత్సరాల కు రిటైర్మెంట్ వయసు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు,ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కమిటీ అధ్యక్షులు సిహెచ్ మనోజ్‌కుమార్, భాగ్యమ్మ, కొండమ్మ,షఫీ, సలోమి ఉన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కొందరికి భిన్నంగా నేర్చుకునే మనస్తత్వం ఉంటుందని, వారిని ప్రోత్సహిస్తే ప్రతి విద్యార్థి విజయం సాధించగల డని ప్రధానోపాధ్యాయులు రియాజ్ అహ్మద్ పేర్కొన్నా రు. బుధవారం తోటపల్లిగూడూరు జెడ్పి హైస్కూల్లో ఘనంగా ప్రపంచ డిస్లెక్సియా దినోత్సవం జరిగింది. హెచ్ఎం రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్ర తి బాలుడు భిన్నంగా నేర్చుకునే మనస్తత్వం ఉంటుందని వారిని అర్థం చేసుకుని ప్రోత్సహిస్తే ప్రతి విద్యార్థి విజయం సాధించగలడని తెలిపారు. పాఠశాల ప్రత్యేక ఉ పాధ్యాయుడు రామచంద్రయ్య మాట్లాడుతూ సరై న బోధనా పద్ధతులు, సహనం మరియు ప్రోత్సాహం ద్వారా ఈ పిల్లలు విజయవంతంగా చదవగలరనాన్రు. విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ మరియు పోస్టర్ తయారీ పోటీలు ని ర్వహించారు.ఉపాధ్యాయులు, సి బ్బంది, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : నకిలీ ఎరువులు, మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ జిల్లా సహాయ సంచాలకులు శ్రీదేవి హెచ్చరించారు. బుధవారం ఆమె మండల వ్యవసాయ అధికారి వివి శిరీషతో కలసి తోటపల్లిగూడూరు మండలంలో పర్యటించారు. దేవి మాట్లాడుతూ ఎటువంటి నకిలీ విత్తనాలు, ఎరు వులు, నకిలీ పురుగు మందులు విక్రయించడానికి వీల్లే దని స్పష్టం చేశారు. అటువంటి వారిపై పూర్తిగా నిఘా ఉంచామని, నిబంధనలు అతిక్రమిస్తే వారు ఎంతటి వా రైనా కఠిన చర్యలు తప్పవని శ్రీదేవి హెచ్చరించారు. ఇందుకూరుపేట టీపి సురేంద్ర రెడ్డి, వ్యవసాయ శాఖ సి బ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన



గుడ్లూరు రూరల్లో..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని మోచర్ల పంచాయతీలోనీ తెట్టులోని అంగన్‌వాడీ సెంటర్‌లో ఉలవపాడు ప్రాజెక్ట్, సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ కామేశ్వరి, అంగన్వాడి కార్యకర్తల వరలక్ష్మీ, కొండమ్మ..కే.అనురాధ. ప్రసన్న.ప్రశాంతి ఆయాలు కరిమున్నిషా గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు ప్రాజెక్టు అర్బన్ బి సెక్టార్ లోని పడమటి వడ్డీ పాలెం అంగనవాడి కేంద్రంలో సిడిపిఓ కే ఉషారాణి ఆదేశాల మేరకు 8వ రాష్ట్రీయ పోషణ్ మహా ప్రోగ్రామ్ నిర్వహించారు. బుధవారం తల్లులను సమావేశపరిచి ఐ వై సి ఎఫ్, తల్లిపాల ప్రాముఖ్యత గురించి హ్యాండ్ వాష్ గురించి గర్భవతులకు బాలింతలకు తీసుకోవాల్సిన ఆహారం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ ఎల్ లక్ష్మీదేవి, వర్కర్ ఎం అంజలి.ఆయా పద్మజా రాణి తల్లులు పాల్గొన్నారు.

‘మెడికవర్’లో ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మెడికర్ వైద్యులు

ప్రజాశక్తి-నెల్లూరు కేన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా అక్టోబర్ నెలను ప్రపంచవ్యాప్తంగా “బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన నెల” గా పరిగణలోకి తీసుకోవాలని, నగరంలోని మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్‌లో మహిళలకు ఉచితంగా బ్రెస్ట్ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారని, మహిళలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని జిజిహెచ్ మెడికల్ సూపరింటిండెంట్ డాక్టరు కొండేటి మాధవి పిలుపు నిచ్చారు. బుధవారం మెడికవర్ వైద్యశాలలో బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి, అనంతరం ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజ్ కి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ముఖ్య అతిథులుగా ఎన్‌ఒజిఎస్ఐ అధ్యక్షురాలు డాక్టరు యశోదర, కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టరు లోకేశ్వరి, హైకోర్టు లాయర్ జె. దీప్తి లక్ష్మి, జెసిఐ మహిళా క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి, మెడికవర్ వైద్యశాల క్లస్టర్ హెడ్ రంజిత్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నేడు వైద్యశాస్త్రం ఎంతో అభివృద్ధి చెందినదని , ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పలు ప్రాణాంతక వ్యాధులకు ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయన్నారు.క్యాన్సర్ అన్న మాట వినిపిస్తే ప్రజల్లో తీవ్రమైన భాయాందోళనలు నెలకొంటాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో క్యాన్సర్‌పై భయం తొలగించి, ముందస్తు పరీక్షల ప్రాధాన్యాన్ని తెలియజేయడమే ప్రధాన లక్ష్యంగా మెడికవర్ యాజమాన్యం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ ప్యాకేజ్ అక్టోబర్ 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. 040–6833 4455 నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణను సమాజంలో ఒక ఉద్యమంగా మలచడమే మెడికవర్ యాజమన్యం ప్రధాన లక్ష్యమని మెడికవర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ పవన్ కుమార్ తెలిపారు.


అర్హులందరికీ ఆటో సేవ పథకం వర్తింపజేయాలి



మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ద శ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు అందించిన ఆటో సేవ పథకం జిల్లాలి 20 వేల మంది ఆటో డ్రైవర్లకు అందలేదని ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా తెలిపారు.ఈ నెల 11,12 తేదీల్లో తోటపల్లిగూడూరు మండలం నరుకూ రు సెంటర్ శుభం ఫంక్షన్ హాల్ లో జరగబోతున్న సిఐ టియు జిల్లా మహా సభలను పురస్కరించుకొని బుధ వారం నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాశిన పరశురామయ్య, అరణి గోపి ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజా మాట్లాడారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు అందించిన ఆటో డ్రైవర్ల సేవ పథకం అందరికీ అందలేదని నిరుపేద ఆటో డ్రైవ ర్లు సేవా పథకం అందక నిరాశతో ఉన్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 38 వేల ఆటోలు తిరుగుతున్నా యని వీటిలో కేవలం 17,400 మంది ఆటో డ్రైవర్లకు మాత్రమే ఆటో సేవా పథకం అందిందని రాజా తెలి పారు. మిగిలిన 20వేల ఆటో డ్రైవర్లకి ఈ పథకం అందని ద్రాక్షలా మిగిలిందని ఆయన పేర్కొన్నారు. అర్హులందరికీ పథకం వర్తింపజేయాలన్నారు. ఎన్. శివ, కోమారి వెంకట శేషయ్య, ప చ్చా చిన్నరావు, నక్కా మనోహర్,దయాకర్, గణేష్, భా స్కర్, ఆకుల రఘు, ఎస్. కె భాష, నాశిన వెంకటేష్ స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

శరవేగంగా విద్యుత్ లైన్ పనులు



ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని చిన్న లాటరపి 33/11 విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని చిన్నలాటరపి.పెదలాటరిపి. జానుకంపేట కష్ణాపురం .నరసాపురం. గ్రామాలకు ఇది వరకు 132 కెవి ద్వారా కావలి నుంచి 33 కెవి లైన్ వచ్చేది. ప్రస్తుతం 33 కెవి సరఫరా లింగ సముద్రం నుంచి వస్తోంది. గతంలో వర్షాల కారణంగా ఆకస్మాత్తుగా విద్యుత్ లైన్‌లో ఏదైనా అంతరాయం ఏర్పడినప్పుడు ఆ లైన్‌కు మరమ్మతులు చేసే వరకు ఆ గ్రామాలన్నీ అంధకారంలో ఉండేవి. దీంతోఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వర రావును ద్వారా విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో మాట్లాడి సుమారు రూ. 60 లక్షల వ్యయంతో నూతనంగా 33 కెవిలైన్‌ను గుడ్లూరు నుంచి చిన్నలాటరపి సబ్ స్టేషన్ వరకు సుమారు 10 కిలోమీటర్ల లైన్ మంజూరు చేయించారు. ప్రస్తుతం ఆ పనులు శరవేగంగా కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యం లో జరుగుతున్నాయి. నెలలోపు కందుకూరు 132 కెవి నుంచి విద్యుత్ సరఫరాను పునర్ధుంచాలని గుత్తేదా రులకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో విద్యుత్ శాఖా జిల్లా అధికారి కట్టా వెంకటేశ్వర్లు కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం .నాగేశ్వరరావులకు గ్రామస్తులు కృతజ్ఞతు తెలియజేస్తున్నారు. గుడ్లూరు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తాటికొండ మధుబాబు పర్యవేక్షిస్తున్నారు.

‘టిఆర్‌ఆర్’లో సెమినార్



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రవి కుమార్


ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల రీసెర్చ్ సెంటర్ కు వివిధ విభాగాల్లో కేటాయించబడిన రీసెర్చ్ స్కాలర్స్ తమ యొక్క పరిశోధన కు సంబంధించిన అంశం మీద సెమినార్, సినాప్సిస్ ప్రజెంటేషన్ చేయడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల యొక్క పురోగమనంలో ఇది మరొక ముందడుగు అని తెలియజేశారు. తమ కళాశాలలో ఉన్న నైపుణ్యం గల అధ్యాపకులను ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం రీసెర్చ్ గైడ్స్ గా గుర్తించడం,రీసెర్చ్ స్కాలర్స్ ని కేటాయించడం జరిగిందని, అందులో భాగంగానే బుధవారం ఈ సెమినార్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర,అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వి శ్రీహరి, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ ఐ అనూష, డాక్టర్ కె వి పద్మావతి, డాక్టర్ కె సుజాత ఉన్నారు.

రెగ్యులర్‌గా మందులు వాడాలి

నెల్లూరు : ఎఆర్‌టి సెంటర్ నుంచి మందులు తీసుకుంటున్న హెచ్ఐవి, ఎయిడ్స్, ఎల్ఎఫ్‌యు బాధితులందరూ మందులు క్రమం తప్పకుండా వాడే విధంగా ఎన్‌జిఒలు చర్యలు తీసుకోవాలని డిఎల్ఓ డాక్టరు ఎస్‌కె ఖాదర్‌వల్లి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జిజిహెచ్ ఆవరణంలో ఉన్న ఎఆర్‌టి సెంటర్‌లో పనిచేస్తున్న ఎన్‌జిఒలతో సమావేశం నిర్వహించారు. ఎన్‌జిఓ సభ్యులకు డాక్టరు ఎస్‌కె ఖాదర్‌వల్లి పలు సలహాలు, సూచనలు చేశారు. ఏఆర్‌టి సెంటర్ అధికారి డాక్టరు గోపి కృష్ణ, డాక్టరు జి.సుబ్రహ్మణ్యం, డిఎపిసియు కార్యాలయం నుంచి శివ, కిరణ్, ఏపిఎస్ఎసిఎస్ పిఓ కిరణ్, ఏఆర్‌టి వరలక్ష్మి, సెంటర్ కౌన్సిలర్లు, ఎన్‌జిఓ సభ్యులు పాల్గొన్నారు.

ఆటో ర్యాలీలో వేమిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:పట్టణంలో అధిక సంఖ్యలో ఆటో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బుధవారం వేమిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి లేఅవుట్ లో సభను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల సూపర్ సిక్స్ పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒకటి ఉందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేస్తే ఆటో ఓనర్లు ఆర్థికంగా నష్టపోయారన్నారు.


ర్యాలీలో పాల్గొన్న ఎంపిఎం ప్రశాంతిరెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూర దృష్టితో ఆటో ఓనర్లకు అండగా నిలిచి 3 లక్షల మందికి వారి ఖాతాలో 15 వేల రూపాయలు జమ చేశారని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ ఇబ్బందులు పడ్డ కొందరు ఆటో ఓనర్ల ఖాతాలో నగదు జమ కాలేదన్నారు. అలాంటి వారికి త్వరలో వారి ఖాతాలో జమ చేస్తామని భరోసా ఇచ్చారు. సూపర్ సిక్స్‌లోని ఒక్కొక్క పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేసి ప్రజలకు అండగా ఉంటున్నారని వెల్లడించారు. త్వరలో అర్హులందరికి ఇంటి స్థలాలను ఇస్తామన్నారు.ఆటో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఆటో ఓనర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా, వైస్ చైర్మన్ యరటపల్లి శివ కుమార్ రెడ్డి, పటాన్ నజీర్ ఖాన్, పలువురు కౌన్సిలర్లు, స్థానిక టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తులను కాపాడుతాం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:నెల్లూరు నగరంలోని పరమేశ్వరి నగర్ లో గల జామియా మసీదుకు చెందిన 13.30 ఎకరాల వక్ఫ్ భూమిని కాపాడుతామని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, అన్నారు. బుధవారం టీడీపీ ముస్లిం నాయకులు, మతపెద్దల తో కలిసి పరిశీలించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియా తో మాట్లాడుతూ, గతంలో పూర్వీకులు రాష్ట్ర వ్యాప్తంగా 67 వేల ఎకరాల భూమిని వక్ఫ్ చేశారని, వక్ఫ్ చేయడం అంటే దేవుడికి ఇవ్వడం అని తెలిపారు. వక్ఫ్ సంస్థలు వాటి భూములతో ఆదాయాన్ని పెంచుకొని సంస్థలు నడుపుకోవటానికి పూర్వీకులు వనరులను ఇచ్చారని తెలిపారు. కాలక్రమేణా పలువురు భూముల ఆక్రమణకు గురయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పరిరక్షణ చేపడుతున్నామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షించి వాటి ద్వారా ఆదాయాన్ని పెంచి పేద ముస్లిం అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పలు వక్ఫ్ ఆస్తులను కాపాడేందుకు సీనియర్ లాయర్లను పెట్టి సిట్టింగ్‌కు 5 లక్షల ఖర్చుపెట్టి పోరాడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సత్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:స్వచ్ఛ ఆంధ్ర-లక్ష్యంలో ఆత్మకూరు మున్సిపాలిటీ ఉత్తమ పనితీరు కనపరచడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర అవార్డును అందుకున్న ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ సి.గంగా ప్రసాద్‌ను మంగళవారం టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చారని, అదే విధంగా ప్రతేడాది అవార్డులు పొందేలా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, పొడమేకల పెంచలయ్య, కొప్పోలు రమాదేవి, దగుమాటి శివకోటారెడ్డి, మొలబంటి రాజశేఖర్ తదితరులున్నారు.


కమిషనర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

గ్రామీణులకు కౌశల్ పథక సేవలు

ప్రజాశక్తి - ఉదయగిరి:దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ పథక సేవలు గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి టి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన పథక కోఆర్డినేటర్స్ ఎస్.కె హనీఫా, ఎస్. స్పందనలకు మీ ఈ పథకం వివరాలను తెలిపి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కేవలం గ్రామీణ ప్రాంతం వారికి వర్తిస్తుందని ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ పాస్ అయిన వారు ఈ పథకానికి అర్హులని వీరికి మూడు నెలల పాటు ఉచిత కోచింగ్ ప్రాక్టికల్స్ నిర్వహించబడతాయన్నారు. ముఖ్యంగా ఉచిత భోజనము ఉచిత హాస్టల్ వసతి కలదని అంతేకాకుండా శిక్షణలో ఉచిత స్టడీ మెటీరియల్, ప్రాక్టికల్ కిట్స్, యూనిఫామ్ ఇవ్వడంతోపాటు శిక్షణ అనంతరము ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించబడుతుందని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు డిడియు జికెవై స్కిల్ కాలేజ్, తహశీల్దార్ కార్యాలయం దగ్గర, బోగోలు, నెల్లూరు జిల్లా లో శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్కే హనీఫా -9177255671 లేదా ఎస్ స్పందన-7093963089 సంప్రదించగలరని తెలిపారు.

విద్యార్థులకు 2.0 జిఎస్‌టిపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :పట్టణంలోని డాక్టర్ ఎస్ఆర్ జె డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు 2.0 సూపర్ జీఎస్టీ, సేవింగ్స్ పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జీ వరకుమారి మాట్లాడుతూ ప్రస్తుతం అమలులోని జీఎస్టీ 1.0లోని పలు అంశాలను జీఎస్టీలో ఉన్న 4 శ్లాబులు 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం గురించి వివరిస్తూ 20లోని 5 శాతం, 18 శాతం రెండు శ్లాబులు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వచ్చిన పనుల విధానాలు సామాన్య ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు మెకిన్ ఇండియా ఆత్మ నిర్బర్ భారత్, డిజిటల్ ఇండియా 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 వంటి కార్యక్రమాల గురించి వైఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులరెడ్డి వివరించారు. సూపర్ జీఎస్టీ ద్వారా ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు సూపర్ సేవింగ్స్ ఎలా పొందవచ్చును, ప్రత్యక్ష, పరోక్ష పన్నులు మధ్య ఉన్న తేడాలని ఎకనామిక్స్ లెక్చరర్ అంకమ్మ వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుప్రియ, డాక్టర్ ప్రసాద్, రేణుక, వెంకట్, యల్లయ్య, రవి, విజయకుమారి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అడవి బాపిరాజు జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కావలి: పట్టణం వెంగళరావు నగర్ ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి బొమ్మల కోటేశ్వరి ఆధ్వర్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలి, నాటక కర్త అడవిబాపిరాజు 130వ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోగ్రంథాలయాధికారి బి.కోటేశ్వరి, సామాజిక కార్యకర్త, గ్రంథాలయ పాఠకుల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎం.మాల కొండారెడ్డి, యూట్యూబర్ రమణ కుమ్మర, సచివాలయం మహిళా పోలీసు ఎం.విజయ పాఠకులు పాల్గొని అడవి బాపిరాజు చిత్ర పటానికి పూలమాల,పూలు వేసి ఘనంగానివాళులర్పించారరు. తదుపరి ఎం.మాల కొండా రెడ్డి మాట్లాడుతూ ఆయన రచించిన "గోన గన్నారెడ్డి", "తుపాను", "కోనంగి" వంటి నవలలు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. కార్యక్రమంలో సచి వాలయం ఉద్యోగులు, స్థానిక ప్రజలు, పాఠకులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన

ప్రజాశక్తి-నెల్లూరు:నగరంలోని ప్రజాశక్తి బుక్ హౌస్ నిర్వాహకులు డీకే డిగ్రీ , జూనియర్ కాలేజీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన పుస్తక ప్రదర్శన విజయవంతంగా ముగిసింది. రెండో రోజు కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గిరి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామణా రెడ్డి, లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, పుస్తకాలు చదివే అలవాట్ల ప్రాముఖ్యతపై విలువైన ప్రసంగాలు చేశారు. తొలుత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గిరి మాట్లాడుతూ పుస్తకాలు చదవడం యొక్క ప్రాముఖ్యతను ప్రత్యేకంగా వివరించారు. ఇంకా డిగ్రీ కళాశాల లైబ్రరీ సైన్స్ విభాగం హెడ్ డాక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడారు. ఈ ప్రదర్శనలో సైన్స్, గణితం, తెలుగు సాహిత్యం, ఇంగ్లీష్ సాహిత్యం, ప్రేరణాత్మక పుస్తకాలు, చరిత్ర, నవలలు, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర విభాగాల పుస్తకాలు ప్రదర్శించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని ప్రజాశక్తి బుక్ హౌస్ బాధ్యులు కె.అరుణ,డి.ఉదయ్ కిరణ్ నిర్వహించారు.



శాస్త్ర సాంకేతిక పురోగతిపై అవగాహన



సతీష్‌రెడ్డిని అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి నెల్లూరుకార్పొరేషన్:నగర పాలక సంస్థ పరిధిలోని 23 మున్సిపల్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారుడు, డిఆర్డిఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి. సతీష్ రెడ్డి వివిధ శాస్త్ర సాంకేతిక పురోగాభివద్ధి అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ సదస్సులో స్వాగత ఉపన్యాసంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. బాలాజీ రావు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 14 హై స్కూల్స్ ను పూర్తిస్థాయిలో అభివద్ధి చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారని తెలిపారు. జూన్ 12న డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ స్టూడెంట్ కిట్ అందజేస్తూ, ఇస్కాన్ సిటీ వారిచే మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తూ, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ద్వారా రూ.15 వేలతో పాటుగా విజయ దీపిక పుస్తకాలను అందజేస్తామని తెలియజేశారు. ప్రతి విద్యా సంవత్సరంలో పురోగతి సాధిస్తు న్నామని, 2023 - 75. 61%, 2024 - 88.17%, 2025 - 83.58% సాధించడంతోపాటు రాష్ట్రంలోనే 13వ స్థానంలో 85.10 శాతంతో నెల్లూరు టౌన్ నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో 148 ఉపాధ్యాయ పోస్టులు మంజూరు కాగా, ఈనెల 13వ తేదీన నూతన ఉపాధ్యా యులుగా డీఎస్సీ వారిచే పూర్తి చేస్తామని తెలియజేశారు. మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ హమీద్ మాట్లాడుతూ శాస్త్రవేత్త లను మించిన సూపర్ స్టార్లు లేరు, అసలైన హీరోలు శాస్త్రవేత్తలని అభిప్రాయం వ్యక్తం చేశారు.నగర కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతి కోసం గొప్ప కార్యక్రమం చేపట్టామని, నెల్లూరు జిల్లా మీద ప్రేమను ఈ కార్యక్రమం రూపంలో వ్యక్త పరుస్తున్న సతీష్ రెడ్డికి ధన్యవాదాలను తెలియజేశారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన కోసం యుద్ధ ట్యాంక్ ను ఏర్పాటుచేసి అవగాహన కల్పిస్తానని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్, డి.ఈ.ఓ. బాలాజీ రావు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, డిప్యూటీ డి.ఇ.ఓ నాయక్, నెల్లూరు అర్బన్ ఎం.ఈ.ఓ. లు తిరపాల్, హమీద్, వివిధ స్కూల్స్ కు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే కెవిపిఎస్ ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: సామాజిక ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వం కోసం కెవిపిఎస్ నిరంతరం పోరాటం చేస్తూ ఉందని కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆత్మకూరు నాగయ్య పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ బస్టాండ్ లో బుధవారం కులవివక్ష పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆత్మకూరు నాగయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడాల్సిన వ్యక్తులే దళితులపై దాడులు నిర్వహిస్తున్నా రన్నారు. అందుకు ఉదాహరణ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని గుర్తు చేస్తూ ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థపై జరిగిన దాడిగా తెలిపారు. ఈ దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేంద్ర, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు నాగయ్య, పట్టణ కార్యదర్శి మహేష్, కాంగ్రెస్ పార్టీ నేత నాగరాజు, కెవిపిఎస్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం:

ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:సినీ రంగం నష్టాలు చవిచూస్తుందని, గిట్టుబాటు ధరకు టికెట్లు విక్రయిస్తున్నారని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదా అని, మాజీ ఎంపి చింతా మోహన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సినిమా టికెట్లు పెంచి సినీ రంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఉన్న ఎదుర్కొంటూ రైతులు పండించిన పంటలకు, ప్రభుత్వం గిట్టుబాటు ధరను కల్పించకపోవడం ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి పై, దాడి యత్నం సంఘటన బాధాకరమన్నారు. గవాయి పై దాడి యత్నం ప్రయత్నాన్ని తాను ఖండిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం సుమారు 11 సంవత్సరాలు పరిపాలన చేస్తుందని తెలిపారు. ఈ పాలనలో దేశంలో అనేక చోట్ల ఇటువంటి సంఘటనలు పెట్రేగిపోతున్నాయని అన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న మాజీ ఎంపి చింతామోహన్

వైసిపి మహిళలు ధర్నా

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్:వైసిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మ ఆధ్వర్యంలో జోనల్ మహిళా అధ్యక్షురాలు మోయల్ల గౌరీ తోపాటు మహిళలు నెల్లూరు నగరంలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ముందు నకిలీ మద్యం తయారీదారులపై చర్యలు చేపట్టాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. నకిలీ మద్యం ప్రాణాలను హరిస్తుందంటూ మద్యం బాటలను రోడ్డుపై పగలగొట్టి వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యంపై పూర్తిస్థాయి విచారణ జరిపించి సూత్రధారులు, పాత్రధారులు పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని నినాదాలు చేస్తూ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రాన్ని వారు సమర్పించారు. అనంతరం కాకాణి పూజిత మీడియాతో మాట్లాడుతూ కల్తీ మద్యంతో అమాయకుల ప్రాణాలు బలి తీసుకోవడం అన్యాయమని కూటమి ప్రభుత్వంలో ఊరూరా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ విచ్చలవిడిగా మద్యం పంపిణీ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమా డుతున్నారన్నారు.కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలతో పాటు మహిళలు విరివిగా పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మహిళలు


వైఎస్ ఎంపిపి, ఎంపిటిసిలకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలోని గండిపాలెం గ్రామంలోని ఎస్సి కాలనీకి వెళ్లే దారుల వెంబడి ఇరువైపుల వేపుగా పెరిగిన్న పిచ్చి మొక్కలను తొలగించాలని దళిత కాలనీ వాసులు వైస్ ఎంపీపీ గుంటుపల్లి మాలకొండయ్య చౌదరిని మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్యను కోరగా వెంటనే స్పందించిన వారు జెసిబి ని ఏర్పాటుచేసి గండిపాలెం గ్రామ సర్పంచ్ గొల్లపల్లి కల్పన, రమేష్ పర్యవేక్షణలో పిచ్చి మొక్కలను తొలగించారు. గుంటుపల్లి కొండయ్య చౌదరి ఉన్నత పాఠశాల కు విద్యార్థులు ఎస్సీ కాలనీ నుండి వెళ్లడానికి పెరిగిన పిచ్చి మొక్కల వలన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఆ దారిని కూడా శుభ్రంగా చేయించి అక్కడ ఉన్న మురుగునీరు వలన ఎలాంటి అనారోగ్యాలు ప్రబలకుండా బ్లీచింగ్ పనులను చేయించారు. అడిగిన వెంటనే తమ కాలనీలో మొక్కలను తొలగించి విష సర్పాల వలన దోమల వలన ప్రజలకు హాని కలగకుండా చేసినందుకు వారికి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి - ఉదయగిరి: అసెస్మెంట్ బుక్లెట్స్ ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉంచాలన్న మండల విద్యాశాఖ అధికారి విద్యాశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి అయ్యవారిపల్లి, దేగురుపల్లి, కొత్తపల్లి పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ మూడు పాఠశాలల్లో విద్యార్థుల అసెస్మెంట్ బుక్లెట్స్ ను పరిశీలించారు. విద్యార్థుల అసెస్మెంట్ బుక్లెట్స్ ఎప్పటికప్పుడు అప్డేటెడ్ గా ఉంచాలన్నారు. పరీక్షల అనంతరం అసెస్మెంట్ బుక్లెట్స్ ను ఎప్పటికప్పుడు కరెక్షన్ చేస్తూ విద్యార్థుల మార్కులను త్వరితగతిన ఆన్లైన్లో నమోదు చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. అనంతరం కనీసం ఒక అరగంట పాటు స్టడీ అవర్స్ నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్ బాబు, టి.విజయ్ కుమార్, లత పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

ఉరేసుకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కావలి:చొక్కాతో ఉరేసుకొని వ్యక్తి మృతిచెందాడు. ఈసంఘటన బుధవారం కావలి మండలం, ఆము దాల దిన్నెగ్రామపంచాయతీ పొలాల్లో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. జాతీయరహదారి -16 కు పడమర దిక్కుగా ఒక తుమ్మ చెట్టుకు గుర్తు తెలియని సుమారు 50 సంవత్సరాల వయసు, అడుగుల 5'3" అంగుళాల ఎత్తుగల వ్యక్తి తన చొక్కా తోనే ఉరి వేసుకొని మృతి చెంది ఉన్న దశ్యాన్ని 1 వ పట్టణపోలీసులు గుర్తించారు.చుట్టుపక్కల వారిని పిలిపించి విచారించగా, ఆ వ్యక్తి నేషనల్ హైవేపై ఉన్న దాబాలో పనిచేసే నార్త్ ఇండియన్,అయిఉండొచ్చని అనుమానిస్తున్నారు, మధ్యాహ్నం మృతుడు ఒంటరిగా ఆ ప్రాంతానికి నడుచుకుంటూ రావడం అక్కడకొందరు గమనించారు.మృతుని జేబుల్లో ఎటువంటి గుర్తించడానికి తగ్గ ఆధారాలు లేవు.ఒక ఖైని పొగాకు ప్యాకెట్ మాత్రమే ఉంది.మృతుని శవాన్ని కావలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.మృతుడిని గుర్తించేవారు వెంటనే 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 9440796312కు, కావలి వన్ టౌన్ పిఎస్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

తల్లిపాలపై అవగాహన

ప్రజాశక్తి-కలిగిరి:మండలంలోని వెలగపాడు అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి , ఎంఎస్ కే హేమ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యత, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు ,వ్యక్తిగత శుభ్రత ,స్థూల కాయం గర్భిణులకు, బాలింతల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఖాదర్ ఉనీషా, లక్ష్మీ, రాగమయి, ముంతాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలో పోషణ్ మహా కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ కస్తూరి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో హ్యాండ్ వాష్, తల్లిపాల ప్రాముఖ్యత గురించి, మాట్లాడారు... బిడ్డ పుట్టిన అరగంటలో తల్లి పాలు తాగించడం శ్రేయస్కరమన్నారు. ఆ పాలు మొదటి టీకాగా బిడ్డకు పని చేస్తుందన్నారు. అందువలన బిడ్డకు తల్లిపాలను ఇవ్వాలని, పిల్లలు ఏదైనా తినేటప్పుడు హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేసుకోవా లన్నారు. దీని వలన డయేరియా, జలుబు లాంటి రోగాలు రాకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కే .ప్రసన్న, సిహెచ్ రూతమ్మ, డి పుష్ప కళ, ఎస్.కె జరిందాజ్, వి.నవనీత, టి .పద్మావతి, ఎం.రాధమ్మ, పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులు నిరసన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :పట్టణంలో పారిశుధ్య కార్మికులపై ఓ ప్రైవేట్ వైద్యుడు దురుసుగా ప్రవర్తించాడు. వివరాలమేరకు.. మున్సిపాలిటీ పరిధిలో ముంబై జాతీయ రహదారి పెట్రోల్ బంకు పక్కన శ్రీ సురక్ష హాస్పిటల్ ముందు భాగంలో చెత్త సేకరించేందుకు ట్రాక్టర్ ఉండడంతో ఆసుపత్రి వైద్యాధికారి పారిశుధ్య కార్మికులను సిబ్బందిని వాహనాన్ని తీయమని హెచ్చరించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.వాహనాన్ని తీసే ప్రయత్నంలో పారిశుధ్య కార్మికుల ఉండగా ఈలోపే వైద్యాధికారి ట్రాక్టర్ టైర్ గాలి తీసే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పారిశుధ్య కార్మికులకు వైద్యాధికారికి వివాదం మొదలైంది. కమిషనర్ బాలకృష్ణకు విషయం తెలిపి సేకరించిన చెత్తను అక్కడే పోసి నిరసన వ్యక్తం చేశారు. ఆ ప్రయివేట్ వైద్యాధికారి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు కుమారుడు కావడంతో స్థానిక టిడిపి నాయకులు వివాదాన్ని సర్ది పెట్టారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట:బోగోలు మండలం, చెంచులక్ష్మి పురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కొంతమంది పేడ పూసినటువంటి ఘటన జరగడం దురదృష్టకరమని గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి రవి తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఈ విధంగా అగౌరవపరచడం శోచనీయమని ఇటువంటి చేష్టలు చేసిన వారిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కావలి డిఎస్పికి వినతి పత్రం అందజేశారు, ఈ చర్యకు పాల్పడ్డ వారిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దళిత గిరిజన సంఘాల జేఏసీ నాయకులు తుమ్మ మస్తాన్, చల్లా మాధవి, సముద్రాల దావీదు, షేక్ సంధాని, గురునాథం రవి, షేక్ రజియా, యోహాన్, ప్రభాకర్, రాజన్న, పాల్గొన్నారు.



రూరల్ అధ్యక్షులుగా 'బాలు'

ప్రజాశక్తి- ఎడ్యుకేషన్ :తమ సంఘం రూరల్ అధ్యక్షులుగా బాలు రాంబాబును నియమిస్తున్నట్లు, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య తెలిపారు. తొలుత రూరల్ అధ్యక్షునిగా నియమించిన సందర్భ ంగా, నియామక పత్రాన్ని రాంబాబుకు శంకరయ్య అందజేశారు. స్థానిక జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం అభివృద్ధికి, బీసీల సంక్షేమానికి ఆయన కృషి చేయాలని కోరారు. రూరల్ నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో కమిటీలు, టౌన్ పరిధిలో ప్రతి డివిజన్ లో, డివిజన్ స్థాయి కమిటీ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన బీసీలకు కార్పొరేషన్ రుణాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన బీసీలందరికీ కార్పొరేషన్ రుణాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమా వేశంలో టి.బాబు రెడ్డి, ఐ.రమేష్, వి.శ్రీని వాసులు, కె.దయాకర్, కె.వీరబాబు పాల్గొన్నారు.



2.0 జిఎస్‌టిపై ఎలక్యూషన్ పోటీలు

ప్రజాశక్తి-కావలి.: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నత విద్యా శాఖ డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అనుగుణంగా బుధవారం డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు, పాలిటెక్నికల్ ప్రిన్సిపల్ ఆర్ వి రమణయ్య ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 పై ఎలక్యూషన్ పోటీ నిర్వహించారు. దీనిలో భాగంగా 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' అనే కార్యక్రమం పై రాష్ట్రస్థాయి లో ప్రజలకు, వ్యాపారులకు అవగాహన చేపట్టడం కోసం విద్యార్థిని విద్యార్థులద్వారా ఈ ఎలాక్యూషన్ పోటీని నిర్వహించబడింది. ఇంజినీరింగ్ విభాగంలో మొదటి బహుమతి-శివ దీప్తి, రెండవ బహుమతి వైష్ణవి, మూడవబహుమతి, ప్రజ్వల పాలి టెక్నికల్ విభాగంలో మొదటి బహుమతి సంధ్య, రెండవ బహుమతి పవన్ సాయి, మూడవ బహుమతి చేతన్ సాధిం చారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల సెక్రెటరీ దామిశెట్టి. డాక్టర్ బాల సురేష్ బాబు , కళాశాల ఏవో. జి రమేష్ బాబు , డిప్లమా కాలేజీ ప్రిన్సిపల్ ఆర్ వి. రమణయ్య, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్ , అన్ని విభాగాలకు సంబంధం చిన హెచ్ ఓ డి లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఎంపిక

ప్రజాశక్తి-ముత్తుకూరు

ఎస్ఇఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఎంపికైనట్లు ప్రాజెక్టు సిఇఒ జనమేజయ మహాపాత్ర బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇనిస్ట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ఎంపిక చేసినట్లు తెలియజేశారు. వచ్చే నెల 4వ తేదీన లండన్ లో జరగనున్న 2025 వార్షిక గ్లోబల్ కన్వెన్షన్ కార్పొరేట్ గవర్నెన్స్ కార్యక్రమంలో అవార్డు అందుకుంటామని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలిపారు.